**Andhra Jyothi**

# ప్రతి జిల్లాలో చంద్రన్న జాబ్‌మేళాలు

గుంటూరు(విద్య), ఆగస్టు 26 : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి జిల్లాలో చంద్రన్న జాబ్‌మేళాలు నిర్వహిస్తామని, ఇందుకు అవసరమైన శిక్షణ ప్రభుత్వం ఇస్తుందని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు తెలిపారు. గుంటూరు సమీప చౌడవరం ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన చంద్రన్న మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత సంక్షేమానికి అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. చదువు పూర్తయిన ప్రతి ఒక్కరూ మెరుగైన ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 65 కార్పొరేట్ కంపెనీలుపాల్గొన్నాయని వెల్లడించారు. మొత్తం 25వేల మంది యువతీయువకులు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రెండురోజులు నిర్వహించే ఈ జాబ్ మేళా ద్వారా 4వేల మందికి పైగా యువతకు ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేటలో ఇటీవల నిర్వహించిన జాబ్‌మేళాలో 4500 మందికి ఉద్యోగాలు ఇప్పించగలిగామన్నారు. ప్రఖ్యాత గుగూల్ సంస్థలో 60 మందికిపైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇదేస్ఫూర్తితో ప్రతి జిల్లాలో ఉద్యోగమేళాలు నిర్వహించి బాబు వస్తే జాబ్ అనే నినాదాన్ని నిజం చేస్తామన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రావెల కిషోర్‌బాబు వేదికపై మంత్రి ప్రత్తిపాటి తదితరులు